02ATP27_02ATP27.qxd 19-05-2025 PM 10:41 Page 1



## ఘనంగా వాల్మీకి ఆలయం పున ప్రతిష్ట



హాజరైన మున్సిపల్ చైర్మన్ తదితరులు

హిందూపురం టౌన్, మే 19 ప్రభాతవార్త



కలశాలతో వాల్మీకి కులస్తులు

మహర్షి శ్రీ వాల్మీకి దేవాలయం పున ప్రతిష్ట వేడుకలు హిందూపురంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని బెంగళూరు రోడ్డులో ఉన్న ఈ దేవాలయం దశాబ్దాల క్రితమే నిర్మితం కాగా కొన్నేళ్లుగా ఆలయం జీర్ణోద్ధరణ పనులు దాతల సహకారంతో నిర్వహించారు. హిందూపురం తాలూకా వాల్మీకి సంఘం అధ్యక్షులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వెంకటరమణ, వైటిపి శ్రీనివాసులు, సంఘం ఇతర నాయకుల ఆధ్వర్యంలో రెండు రోజులుగా ఘనంగా పూజా కైంకర్యాలు జరిగాయి. వాల్మీకి కులస్తులు కలశాలను చేత పట్టి ప్రదర్శనగా ఆలయానికి చేరుకున్నారు. ప్రత్యేక హోమాలను నిర్వహించారు. వేడుకల్లో వాల్మీకి కులస్తుల తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పురప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, ఎమ్మెల్యే పిఏ బాలాజీ, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థరెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్ కుమార్, శివశంకర్, పవన్ కుమార్, జనసేన నాయకులు నిమ్మకాయల రాము మొదలగువారు పాల్గొన్నారు.

## వాల్మీకి సేవలో వైసీపీ ఇన్చార్జ్



పూజల్లో వైసీపీ ఇన్చార్జి దీపిక

హిందూపురం మే 19 ప్రభాతవార్త

పట్టణంలోని బెంగళూరు రోడ్డులో ఉన్న వాల్మీకి దేవాలయం పున ప్రతిష్ట కార్యక్రమం వేడుకల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం నియోజకవర్గ ఇన్చార్జి దీపిక వేణు రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు వాల్మీకి సంఘం అధ్యక్షులు వెంకటరమణ, ఇతర కమిటీ ప్రతినిధులు స్వాగతం పలికారు. వాల్మీకి ప్రత్యేక పూజలలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు లోకేష్, ప్రణయ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన సమన్వకర్త తలారి రంగయ్య



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మే 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని మామదూరు గ్రామంలో మృతిచెందిన మల్లేషప్ప(63) కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతిని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, కళ్యాణదుర్గం రూరల్ మండల కన్వీనర్ గొళ్ళ సూరి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా కార్యదర్శులు గోపాల్ రెడ్డి మంజునాథ్, మామదూరు అయ్యన్న, కొండాపురం రాము, పాల వెంకటాపురం సర్పంచ్ నాగభూషణ, ఎంపీటీసీ శివన్న, కృష్ణమూర్తి, మంజు, ప్రభాకర స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరుములు మెరుపుల సమయంలో ప్రజలు భద్రత పాటించండి

బ్రహ్మసముద్రం మే 19 ప్రభాతవార్త

మండలవ్యాప్తంగా అధికవర్షాలు నమోదయ్యే అవకాశంఉన్నందున ప్రజలు భద్రతా చర్యలు పాటించాలని పత్రికా ప్రకటన ద్వారా డిప్యూటీ తాసిల్దార్ శ్రీనాథ్ రెడ్డి తెలిపారు కలెక్టర్ ఆదేశాల మేరకు భద్రతాపరంగా భద్రమైన భవనాలు గదిలోకి వెళ్లాలని వాతావరణ హెచ్చరికలను గమనించి టీవీ ఫ్రిడ్జ్ ఏసి లాంటి విద్యుత్ పరికరాలను అన్ ప్లగ్ చేయండి తలుపులు కిటికీలు లోహపువస్తువుల నుంచి దూరంగాఉండండి మెరుపు తగిలిన వ్యక్తికి వెంటనే ప్రథమ చికిత్స అందించి వైద్య సహాయం చేయించాలని కాళీ మైదానాలు ఒంటరిగా ఉన్న చెట్ల కింద ఆశ్రయం తీసుకోకూడదని ప్రజలు వర్షాలు పడుతున్న సమయంలో సురక్షితమైన ప్రదేశాలకు వెళ్లాలని తెలియజేశారు

## కామ్రేడు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి నివాళులు

రాయదుర్గం, మే 19 ప్రభాతవార్త



కామ్రేడు పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

బ్రాంతీకవ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ పుచ్చల పల్లి సుందర య్యను ప్రతి ఒక్కరూ ఆదర్శం గా తీసుకొని ముందుకు పోవాలని కనేకల్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కోరి నాగరాజు అన్నారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వార్తలు సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు, సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పార్లమెంట్ తొలి ప్రతిపక్ష నాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి 40వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించడం ఆయన్ని మనం స్మరించుకోవడం మన అదృష్టం అన్నారు.

## చట్ట పరిధిలో పిటిషన్లు పరిష్కరించండి - జిల్లా ఎస్పీ వి.రత్న

పుట్టపర్తి, మే 19, ప్రభాతవార్త



ప్రజల సమస్యలను ఆలకిస్తున్న జిల్లా ఎస్పీ వి. రత్న

జిల్లా నలుమూలల నుండి ఎంతో నమ్మకంతో వ్యాసాలు కూర్చి ప్రజలు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో అందించే పిటిషన్లను చట్టపరిధిలో వెంటనే పరిష్కరించాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని ప్రజల నుండి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులు విచారించి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ఆస్తి తగాదాలు, భార్యాభర్తల గొడవలు, ఉద్యోగాల పేరుతో మోసాలు ఆన్లైన్ మోసాలు, తదితర సమస్యలపై 70 అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, లీగల్ సెల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి,, సిఐ సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## త్రివిధ దళాలకు అండగా మేము సైతం...

### వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి



కాలవ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర పాల్గొన్న వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి

డి. హిరేహాళ్, మే 19, ( ప్రభాతవార్త )

త్రివిధ దళాలకు అండగా మేము సైతం అంటూ రాయదు ర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసు లు ఆధ్వర్యంలో చేపట్టిన తిరంగా యాత్రలో రాయ దుర్గం నియోజక వర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప పాల్గొన్నారు. సోమవారం రాయదుర్గం పట్టణంలోని సీతా రామాంజనేయులు ఆలయం, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహంవద్ద నుండి ఎమ్మెల్యే కాలవ త్రివర్ణ పతాకం చేత పట్టి ప్రారంభించిన తిరంగా యాత్ర వినాయక సర్కిల్ నుండి మహాత్మా గాంధీ, మహర్షి వాల్మీకి విగ్రహం సర్కిల్ వరకు యాత్ర కొనసాగింది. ఈ తిరంగా యాత్రకు మేము సైతం అంటూ వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, న్యాయ సలహాదారులు న్యాయవాది రవిచంద్ర, సభ్యులు, లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ సభ్యులు, పైగేరి హమాలి యూనియన్ సభ్యుల తో కలిసి వారు ఈ యాత్రలో పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారు. దేశ భద్రత కోసం సరిహద్దుల్లో కంటికి రెప్పలా దేశాన్ని కాపాడుతూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటమే నిరంతర ధ్యేయంగా భారతీయులను కాపాడుతున్న వివిధ దళాలకు తమ మద్దతు కాస్త ఉండాలని వారు తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు. రాయదుర్గం పట్టణము కు చెందిన మహిళలు కాలవ ఆధ్వర్యంలో వెయ్యి అడుగుల జాతీయ జెండాను ప్రదర్శిస్తూ తిరంగా ర్యాలీ యాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ దళాలకు తమ మద్దతును చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులు అజయ్ టైలర్ రఘు, మీడియా సలహాదారులు బోయపాటి ప్రకాష్, లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ ఉపాధ్యక్షుడు గొల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన వాల్మీకి సంఘం అధ్యక్షులు



నూతన దంపతులతో వాల్మీకి సంఘం అధ్యక్షులు

డి. హిరేహాళ్, మే 19, (ప్రభాతవార్త)

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. సోమవారం రాయదుర్గం పట్టణంలోని కురిహినశెట్టి కళ్యాణ మండపంలో జరిగిన బేలోడ వారి పిలుపుమేరకు ఆ సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులు, మిత్రులతో కలిసి రిసెప్షన్ వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. పద్మావతి, మల్లికార్జున దంపతు లఆహ్వానం మేరకు వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులు లోకేష్, పూర్ణప్రజ్ఞ లను దీవించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈనేపథ్యంలో ఆయన నూతనదంపతులతో మాట్లాడుతూ మీవివాహజీవితం సుఖసంతోషాలతో సాగాలని ఎలాంటి మనస్పర్థలకు తావివ్వకుండా మీజీవితానికి మీరే బంగారు బాటలు వేసుకోవాలని ఆయన వధూవరులకు సూచించారు. మూడుముళ్ల బంధంతో ఒకటైన మీ దాంపత్య బంధం మీ ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవాలని ఆయన నూతన దంపతులకు తెలిపారు. ఈ వివాహ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవసమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు విశ్రాంతి ఆర్మీ ఉద్యోగి వాల్మీకి జోగప్ప, అజయ్ టైలర్ రఘు, తిప్పేస్వామి, లాలెప్ప, మిత్రులు జాన్సన్‌సూర్య, రిపోర్టర్ నవకోటినారాయణ, గాజుల భీమరాజులు, త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సంతానం కలగలేదని యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య

గోరంట్ల, మే 19 ప్రభాతవార్త



ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి ఫైల్ ఫోటో.

పిల్లలు పుట్టలేదని మనస్థాపనతో వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గోరంట్ల మండలంలో చోటుచేసుకుంది, సీఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు గోరంట్ల మండలంలోని బూచేపల్లి గ్రామానికి చెందిన లోచర్ల చరణ్ కుమార్ ( 33) కియా అనుబంధ సంస్థలు పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు, మొదటి వివాహం చేసుకున్నాడు, అయితే సంతానం కలగకపోవడంతో ఇరువురి మధ్య మనస్పర్థలు ఏర్పడి విడాకులు తీసుకున్నాడు, అయితే మళ్లీ మూడు సంవత్సరాల క్రితం పూజ అనే యువతితో వివాహం చేసుకొని ఆమెకు కూడా పిల్లల పుట్టకపోవడంతో కల్లితండా లో జరిగిన డ్రామా కు వెళ్ళి వస్తానని చెప్పి వెళ్లి, జీవితంపై విరక్తి చెంది, గ్రామానికి సమీపం లోని చింత చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు సిఐ బోయ శేఖర్ తెలిపారు, అయితే మృతుడి తండ్రి లోచర్ల నరసింహప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రామగిరి ఎంపీపీ ఎన్నిక వాయిదా

రామగిరి, మే 19 ప్రభాతవార్త



ఎన్నికలకు సిద్ధంగా ఉన్న దృశ్యం



పోలీసు బందోబస్తు దృశ్యం

ఎంపీపీ ఉప ఎన్నిక సోమవారం నిర్వహించడం జరిగింది. మహిళా జనరల్‌కు రిజర్వ్ కావడంతో మహిళా అభ్యర్థి లేక నిరవధిక వాయిదా వేస్తున్నట్లు ఎన్నికలు అధికారి సంజీవయ్య తెలిపారు. ముగ్గురు సభ్యులు మాత్రమే హాజరయ్యారు. తిరిగి ఎన్నికఎప్పుడు నిర్వహించడం జరుగుతుంది అనేది రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంటాడని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి 238పోలీస్‌లతో బందోబస్త్ నిర్వహించారు.

## ఆటోను ఢీకొన్న ట్రాక్టర్

### ఆటో డ్రైవర్ మృతి భార్యకు తీవ్ర గాయాలు





మృతిచెందిన ఆంజనేయులు ఫైల్ ఫోటో, ఆటోను ట్రాక్టర్ ఢీకొన్న దృశ్యం

బత్తలపల్లి మే 19 ప్రభాతవార్త

మండలంలోని వేల్పుమడుగు క్రాస్ దాటిన తరువాత గొట్లూరు గ్రామానికి చెందిన జ్వాలానరసింహారెడ్డి పొలంవద్ద ఆటోనుబండలతోవెళుతున్న ట్రాక్టర్ ఢీకొన్నప్రమాదంలో ఆటోడ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందగా, అతని భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు ముదిగుబ్బ గ్రామానికిచెందిన మత్రాఆంజనేయులు(59), భార్య అలివేలమ్మ తో కలసి ధర్మవరం మార్కెట్లో తెల్ల గడ్డలు కొని గ్రామాలలో విక్రయించే వారన్నారు. ఆక్రమంలోనే సోమవారం ఉదయం ఆటోలో ముదిగుబ్బ నుండి ధర్మవరంకు వెళ్తుండగా వేల్పుమడుగు క్రాస్ దాటిన తర్వాత బండలతో వెళుతున్న ట్రాక్టర్ వెనక నుండి ఆటోను ఢీకొనిందన్నారు. ఈ ప్రమాదంలో ఆటో నడుపుతున్న ఆంజనేయులు తలకు బలమైన రక్తగాయం అయ్యి అక్కడిక్కడే మృతిచెందాడన్నారు. అలివేలమ్మకు గాయాలుకాగా రోడ్డుపై వెళ్లే వాహనదారులు ఆమెని వెంటనే బత్తలపల్లి ఆర్డిటి హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. అలివేలమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతి చెందిన ఆంజనేయలుకు భార్యతో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారన్నారు.

## సీసీ రోడ్లను పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు



సీసీ రోడ్లు పరిశీలిస్తున్న దృశ్యం

అమరాపురం మే 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని హేమావతి గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లమారనపల్లి, కెంపక్కన హట్టి, వడ్రహట్టి, హోసహట్టి గ్రామాలలో నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డు నాణ్యతను క్వాలిటీ కంట్రోల్ అధికారులు ఏఈఈ శ్రీనివాస్ రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా పనుల పరిశీలన చేసిన అధికారులు పనుల నాణ్యత పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ గుత్తేదారు రామచంద్రప్ప సమక్షంలో పనుల పరిశీలనచేసినారు. అధికారులు నిర్వహించిన తనిఖీలో రోడ్డు నిర్మాణం ప్రమాణాల పట్ల సంతృప్తి వ్యక్తంచేశారు. రోడ్డు నిర్మాణం ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని అందిస్తుందని, గ్రామీణాభివృద్ధికి దోహదపడుతుందని అధికారులు తెలిపారు.

## ఏపీజీఈఏ అధ్యక్షులు సి.ఎర్రిస్వామి, కోశాధికారి సి.భరత్‌రాజుకు సన్మానం

### -ఏకగ్రీవంగా ఎంపికపట్ల హర్షం వ్యక్తం చేసిన దళిత సంఘాల నాయకులు



ఏపీజీఈఏ ఉరవకొండ తాలుకా అధ్యక్షులు సి.ఎర్రిస్వామి, కోశాధికారి సి.భరత్ రాజును సన్మానించిన దృశ్యం

ఉరవకొండ, మే 19 ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) ఉరవకొండ తాలుకా అధ్యక్షులు చాపిరిఎర్రిస్వామి, కోశాధికారి సింగాడిభరత్‌రాజును దళితసంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ఆవరణంలో సోమవారంమధ్యాన్నం జరిగినకార్యక్రమంలో ఇరువురికి షాలువాలుకప్పి పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉద్యోగులకు, ప్రభుత్వానికి వారధులుగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీజీహెచ్ఎస్ఎస్ అధ్యక్షులు మీనుగ గోపాల్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘం నాయులు పాల్తూరు ఆనంద్‌రాజు, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, ఎంఈఎఫ్ నాయకులు మీనుగ భాస్కర్, సాకే భాస్కర్, దుర్గప్రసాద్, లాలుప్రసాద్, గోవిందు, విద్యార్థి సంఘం నాయకులు మధుప్రసాద్, రాము, దళిత నాయకులు మీనుగ రామాంజినేయులు, చంద్రశేఖర్, ఎర్రిస్వామి, ఓబన్న, ఎర్రిస్వామి, సోమశేఖర్, రాజేష్, శ్రీరాములు, భీమా, శ్రీరాములు, వెంకటరమణ, వెంకటేష్, ధనుంజయ, నారాయణస్వామి పాల్గొన్నారు.

## సజావుగా ప్రారంభమైన 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు

### -తొలిరోజు తెలుగు పరీక్షకు 162 మంది గైర్హాజరు

ఉరవకొండ, మే 19 ప్రభాతవార్త

10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం సజావుగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని 5 కేంద్రాల్లో తొలిరోజు జరిగిన తెలుగు పరీక్షకు 394 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 232 మంది హాజరుకాగా 162 మంది గైర్హాజరయ్యారు. ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంల్లో 76 మందికిగాను 36 మంది హాజరుకాగా 41 మంది గైర్హాజర య్యారు. జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 62 మందికిగా ను 33 మంది హాజరుకాగా 29 మంది గైర్హాజరయ్యారు. జెడ్పీ బాలికోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 61 మందికిగాను 35 మంది హాజరుకాగా 26 మంది గైర్హాజరయ్యారు. వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల కేంద్రంలో 97 మందికిగాను 64 మంది హాజరుకాగా 33 మంది గైర్హాజరయ్యారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 98 మందికిగాను 65 మంది హాజరుకాగా 33 మంది గైర్హాజరయ్యారు.

## వాస్తవాలు ప్రజలకు తెలియాలంటే హంద్రీనీవాపై బహిరంగ చర్చ జరగాలి

### -ఉరవకొండలో హంద్రీనీవా శిలాఫలకాలవద్దే చర్చకు విప్ సిద్ధం కావాలి

### -విలేఖరుల సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉరవకొండ, మే 19 ప్రభాతవార్త

హంద్రనీవా సుజల స్రవంతి పథకానికి ఏ ప్రభుత్వంలో, ఏ ముఖ్యమంత్రి ఎన్ని నిధులు ఖర్చు పెట్టారో ప్రజలు, రైతులకు తెలియజేయాల్సిన అవసరం ఉందని ఇందుకు బహిరంగ చర్చ ఒక్కటే మార్గమని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మెన్ వై.శివరామిరెడ్డి సవాల్‌ను స్వీకరించి ఉరవకొండలోని హంద్రీనీవా శిలాఫలకాలవద్దే చర్చకు రావాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. పట్టణంలోని స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహం ఆవరణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మెన్ ఎం.వి.రమణయాదవ్, మాజీ ఎంపీపీలు కె.రామచంద్ర, ప్యాపిలి తిప్పయ్య, నాయకులు నెరమెట్ల తిప్పారెడ్డి, బి.విజయ్‌కుమార్, డోనేకల్లు రాంబాబు, ఎం.పెద్దన్న, మంగమ్మ, ఆకుకూర నాగరాజు, చిన్నముష్టూరు ఎర్రిస్వామి, కోనాపురం హనుమంతు, ఎర్రిస్వామి, ఎ.రఘు, ఉండబండ భాస్కర్, పాల్తూరు మాలింగ తదితరులు మాట్లాడారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 1987లో హంద్రీనీవా పనులకు శ్రీకారం చుట్టిన మాట వాస్తవమని అయితే పనులు మాత్రం జరుగలేదన్నారు. ఆ తరువాత 1996 మార్చి 11న నారా చంద్రబాబునాయుడు ఉరవకొండలోని పోలీస్ స్టేషన్ ఎదుట మరోసారి హంద్రీనీవాకు శంకుస్థాపన చేసి శిలాఫలకం వేశారని 1999 ఎన్నికలు వచ్చే సమయానికి కూడా గంప మన్ను తీయలేదన్నారు. మళ్లీ 1999 జూలై 9న ఆత్మకూరులో 40 టీఎంసీల హంద్రీనీవాను 5 టీఎంసీలకు కుదిస్తూ మరోకమారు శంకుస్థాపన చేశారన్నారు. అయినా పనుల్లో ఎలాంటి పురోగతి లేదన్నారు. 2004లో వై.ఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత జలయజ్ఞంలో భాగంగా ఉరవకొండలోనే శంకుస్థాపనచేసి హంద్రీనీవా పనులను పరుగులు పెట్టించి దాదాపు 5,000 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి తొలిదశ పనులను, రెండవ దశలో కొంత మేర పనులను పూర్తి చేయించిన ఫలితంగానే 2012లో జీడిపల్లికు కృష్ణా జలాలు వచ్చాయన్నారు. ఇది అందరికీ తెలిసిన వాస్తవమని అయితే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు వాస్తవాలు కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చరిత్రను వక్రీకరించడం మానుకొని ఏ ప్రభుత్వ హయాంలో, ఏ ముఖ్యమంత్రి హంద్రీనీవా కోసం ఎంత ఖర్చు పెట్టారో ప్రజలకు తెలియజేయడానికి బహిరంగ చర్చకు రావాలన్నారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి 2019లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రపంచ వ్యాప్తంగా కరోనా విలయ తాండవం చేసిందని రెండేళ్ళపాటు జన జీవనం అస్తవ్యస్తంకాగా సవాల్‌గా తీసుకొని జగన్ ప్రజలకు అండగా నిలిచి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారన్నారు. జగన్ హంద్రీనీవా కాలువను 6,200 క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచడానికి జీవో జారీ చేసి 4,647 కోట్లతో టెండర్లు పిలువగా పూర్తి అయ్యాయని కూటమి ప్రభుత్వం వచ్చాకే టెండర్లు రద్దు అయ్యాయన్నారు. ఇప్పుడు 3,850 క్యూసెక్కులకు కాలవను పరిమితం చేయకుండా 10వేల క్యూసెక్కులకు పెంచాలన్నారు. హంద్రీనీవాను ఏనాడు తెలుగుదేశం ప్రభుత్వం పట్టించుకోలేదని ఇప్పుడు నీతులు చెప్పడాన్ని చూసి ప్రజలు నవ్వుకొంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో కొనకొండ్ల లాలెప్ప, ఆమిద్యాల చెన్నారెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సుందరయ్యకు ఘన నివాళి

చిలమత్తూరు, మే 19 ప్రభాతవార్త



సుందరయ్య చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

స్వాతంత్ర్య సమరయోధుడు పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిలమత్తూరు మండలం కోడికొండ చెక్‌పోస్ట్‌లోని సుందరయ్య కాలనీవాసులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. యువత సుందరయ్య ఆదర్శాలను అనుసరించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ప్రవీణ్‌కుమార్, సుధాకర్, సుందరయ్య కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కంబదూరు మండలం వైస్ ఎంపీపీగా సోమశేఖర్ ఏకగ్రీవం

కంబదూరు, మే 19, ప్రభాత వార్త



వైస్ ఎంపీపీ గా సోమశేఖర్ ప్రమాణస్వీకారం చేస్తుంది దృశ్యం

కంబదూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ ఎన్నిక సోమవారం ప్రశాంతంగా జరిగింది. మండల ఉపాధ్యక్షులుగా ఎనుముల సోమశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన వైస్ ఎంపీపీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 1 వ సెగ్మెంట్ ఎంపీటీసీ అభ్యర్థి సోమశేఖర్ ను ఎంపీటీసీలు చేతులెత్తి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ అధికారి నాగేశ్వరరావు, ఎంపీడీవో సూర్యనారాయణ ఆధ్వర్యంలో సోమశేఖర్ ను ప్రమాణ స్వీకారం చేయించి ధృవీకరణ పత్రాలు అందజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ బలం ఉండడంతో వైస్ ఎంపీపీ స్థానాన్ని వైకాపా కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా కంబదూరులో పర్యటించిన సమన్వయకర్త ,పిఏసి సభ్యులు తలారి రంగయ్య నూతనంగా ఎన్నికైన వైస్ ఎంపీపీ సోమశేఖర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం కల్పిస్తామని తెలియజేశారు. అనంతరం వైస్ ఎంపీపీ సోము మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, సమన్వయకర్త తలారి రంగయ్య, ప్రముఖ నాయకులు ఉమామహేశ్వర్ నాయుడు, ఎంపీటీసీలకు తదితర మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో పార్టీ కోసం కష్టపడి పని చేస్తానని పేర్కొన్నారు. ఏవో తిప్పయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

## ముద్దాయి అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

డి. హిరేహాళ్, మే 19, ( ప్రభాతవార్త )

ఘర్షణలో రామాంజిని మరణముకు కారకుడైన ముద్దాయి చిత్రయ్య ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి సోమవారం తెలిపారు. ఎస్.ఐ. అందించిన వివరాల మేరకు డి. హిరేహాళ్ మండలం కల్యం గ్రామంలో ఈనెల 9న రామాంజిని అదేగ్రామానికి చెందిన చిత్రయ్యల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో కొట్టి గాయపరచడం జరిగిందన్నారు. గాయపడిన బాధితుడిని కుటుంబసభ్యులు చికిత్సకోసం బళ్లారివిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మరణించడం జరిగిందని ఆయన చెప్పారు. మృతుడి భార్యఇచ్చిన ఫిర్యాదుమేరకు హత్య కేసు నమోదు చేసి ముద్దాయిని అరెస్టు చేసి కోర్టుకు తరలించగా కోర్టు ముద్దాయికి రిమాండ్ విధించడంతో రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి

రాప్తాడు మే 19 ప్రభాతవార్త

రాప్తాడు మండల పరిధిలోని పంగల్ రోడ్డు వద్ద పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులకు రామాంజనేయులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అత్యంత ఆదర్శవంతమైన నాయకుల్లో అగ్రగామి పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. రాజకీయ విబేధాలతో నిమిత్తం లేకుండా ఆయనను అభిమానించేవారు రాష్ట్రంలో కమ్యూనిస్టు ఉద్యమంలోనూ, వెలుపల కోకొల్లలుగా ఉన్నారు. జాతీయ స్థాయిలో సైతం యవ్వనంలోనే ఉన్నత విలువలు పాటించి నెహ్రూ లాంటి వారి అభిమానాన్ని సైతం చూరగొన్న వ్యక్తి. తనతో రాజకీ యంగా విబేధించేవారిని సైతం ఆయన గౌరవించేవారు. తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటానికి ప్రత్యక్ష సారధ్యం వహించిన సుందరయ్య భారతదేశ విముక్తికి మార్గం చూపారు. సిద్ధాంతాన్ని ఆచరణతో మేళవించగలిగిన ఆయన శక్తి సామర్థ్యాలను గుర్తించిన సిపిఐ(యం) ప్రథమ ప్రధాన కార్యదర్శిగా ఆయన్ను ఎన్నుకున్నదన్నారు.

**నిబద్ధత కలిగిన అసాధారణ వ్యక్తిత్వం :** 200 సంవత్సరాల బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాట ఫలితంగా మనం స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నాం. ఆ పోరాట విలువల్లోనుంచే సుందరయ్య లాంటి మహనీయులు రాజకీయాల్లో అడుగు పెట్టారు. సమాజం కోసం త్యాగం చేయటం, ప్రజల పట్ల నమ్రత, నమ్మకం, పోరాటాల పట్ల నిబద్ధత, మార్క్సిస్టు సిద్ధాంతం పట్ల ఆచంచల విశ్వాసం ఆయన వ్యక్తిత్వాన్ని రూపుదిద్దాయి. ఆయన లాగే స్వాతంత్ర్యోద్యమంలో జవహర్లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, జయప్రకాష్ నారాయణ, భగత్సింగ్, రవీంద్రనాథ్ ఠాగూర్ లాంటి అనేక మంది సోషలిస్టు సోవియట్ యూనియన్తో ప్రభావితమయ్యారు. సుందరయ్య, ఇఎం ఎస్, చంద్ర రాజేశ్వరరావు లాంటి వారు కమ్యూనిస్టు పార్టీలో ప్రవే శించారు. కాంగ్రెస్ పార్టీ సైతం సోషలిజాన్ని లక్ష్యంగా ప్రకటించుకుంది. రాజ్యాంగ పీఠికలో అది అంతర్భాగమైంది.. స్వాతంత్ర్యోద్య మంతో ఏమాత్రం సంబంధం లేని బిజెపి ఆనాటి విలువలను తిరోగమనం పట్టిస్తున్నది. స్వాతంత్ర్యోద్యమానికి వెన్నుపోటు పొడిచిన ఆర్ఎస్ఎస్ నడిపే బిజెపికి స్వాతంత్ర్యోద్యమ నాయకులన్నా, కమ్యూనిస్టు పార్టీలన్నా జెర్రెలు పాకినట్టుంటుంది. చరిత్రను వక్రీకరించడం ద్వారా మతోన్మాద విలువలను కొత్త తరంపై రుద్దుతోందన్నారు. స్వాతంత్ర్యా నంతరం నిర్మించిన పెట్టుబడిదారీ వ్యవస్థ సమాజంలో అసమానత్వాన్ని పెంచింది. ఫలితంగా పెల్లుబికిన అసంతృప్తిలోనుంచి మతోన్మాదంలాంటి విషబీజాలు పుట్టుకొచ్చాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాప్తాడు రూరల్ ప్రాంతీయ కమిటీ సభ్యులు పోతులయ్య, సిపిఎం నాయకులు బ్రహ్మయ్య సుబ్బారావు, సుబ్బిరెడ్డి లక్ష్మ న్న, మల్లేష్ ప్రకాష్, ప్రతాప్, నారాయణస్వామి, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.


నివాళులు అర్పిస్తున్న సిపిఎం నేతలు

# ఉత్తమ ప్రతిభ చాటి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

## - పురస్కారాల ప్రధానోత్సవంలో వక్తలు

అనంతపురం న్యూటౌన్, మే 19 ప్రభాతవార్త

ప్రాథమిక స్థాయి నుండి వాల్మీకి/బోయ సామాజికవర్గం విద్యార్థులు నిరంతర శ్రమ, కఠోర దీక్షతో విద్యాభ్యాసం సాగిస్తూ ప్రతిభను చాటి భవిష్యత్తుకు బంగారుబాటలు వేసుకోవాలని ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ పిలుపునిచ్చారు. కాల్వ శ్రీనివాసులు తాను వ్యక్తిగతంగా ప్రథమ స్థానంలో నిలిచిన వారికి ట్యాబులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్.సీ.అక్కులప్ప, ప్రధాన కార్యదర్శి ఎ.చైతన్యకుమార్, కోశాధికారి జి.పవన్ కుమార్ ఆధ్వర్యంలో 2024-25 పది, ఇంటర్మీడియట్లో ప్రతిభతో అత్యుత్తమ మార్కులు సాధించిన 450 మంది వాల్మీకి సామాజికవర్గం విద్యార్థులకు సోమవారం రుద్రంపేట వాల్మీకి కళ్యాణమంటపంలో ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ముఖ్యఅ తిథులుగా అనంతపురం రూరల్ డి.ఎస్.పి వెంకటేశులు, పత్తికొండ డిఎస్పి వెంకట్రామయ్య, రిటైర్డ్ డీఎఫ్ఓ ఆది నారాయణ, మాజీ ఏడిసిసి చైర్మన్ వీరాంజనేయులు, తలారి ఆదినారాయణ, ఎంఈఓ వాణీదేవి, అమరావతి ఆసుపత్రి ఎండీ అంకె ముత్యాలు, మాజీ సీఈఓ ఈశ్వరయ్య, నాగభూషణం జిల్లా, మండల స్థాయి వాల్మీకి నాయకులు తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన దాదాపు 2000 మందికి భోజనాలను ఏర్పాటు చేసిన ఊరికే బెంగళూరు వాస్తవ్యులు సురేంద్ర బి.యస్ని అందరూ అభినందించారు. వక్తలు మాట్లాడుతూ.. పవిత్ర రామా యణ ఇతిహాసాన్ని భరత జాతికి అందించిన వాల్మీకి వారసులుగా చెప్పుకునేలా విద్య పట్ల ఆసక్తిని పెంచుకుని ఉన్నత విద్యావంతులుగా రాణించాలన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేరేలా పట్టుదల, ఏకాగ్రతతో ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి అత్యున్నత ఉద్యోగాలు సాధించాల న్నారు. ప్రతిభకు కుటుంబ నేపథ్య ం, ఆర్థిక, సామాజిక స్థితిగతులు ఎలాంటి అవరోధం కాదని, లక్ష్యసాధన, చిత్తశుద్ధితో ఉద్యోగాల్లో రాణించి తమవంతుగా వాల్మీకి జాతికి సేవలం దించాలన్నారు. వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లాలో విద్యార్థులకు భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేలా రూపకల్పన చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యరాజు, వాల్మీకి జేఏసీ రాష్ట్ర నాయకులు కొండపల్లి అక్కులప్ప, వాల్మీకి సంక్షేమ సంఘం అధ్యక్షులు బ్రహ్మ య్య, శంకర నారాయణ, ఈశ్వరయ్య, దాదులూరయ్య, రామాంజనేయులు, నాగరాజు, సంగప్ప తదితరులు పాల్గొన్నారు.


ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న దృశ్యం

# జూన్ 2వ తేదీన తాసిల్దార్ కార్యాలయం నందు ధర్నా జయప్రదం చేయండి !

## - సిపిఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి పి.రామకృష్ణ

రాప్తాడు, మే 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బ్రహ్మంగారి గుడి వద్ద సిపిఐ మండల కార్యవర్గ సమావేశం స్థానిక నందు నిర్వహించారు. సోమవారం ఈ సమావేశానికి సిపిఐ రాప్తాడు మండల కార్యదర్శి ఆర్.రవీంద్ర అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి పి.రామకృష్ణ హాజరై మాట్లాడుతూ.. పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఒక్కో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల చొప్పున ఇవ్వాలని అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని చెప్పి డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాలను నిర్వహిస్తుమని తెలిపారు. ఈ సందర్భంగా రాప్తాడు మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. అదే విధంగా హంద్రీనీవా కాల్వకు సంబంధించి కాలువ వెడల్పు చేయాలని రాప్తాడు నియోజకవర్గం లో 50 వేల ఎకరాలకు ఆయకట్టు నీరు ఇవ్వాలని దాని ద్వారా పిల్ల కాలువలు తీయించాలి మా భవిష్యత్ ప్రణాళిక హంద్రీనీవా ద్వారా ఆయకట్టు నీరు ఇచ్చేంతవరకు సిపిఐ పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది, అదేవిధంగా సిపిఐ పార్టీ మహాసభలు గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఈ యొక్క మహాసభలు నిర్వహిం చుకుం టున్నాం అందులో భాగంగా రాప్తాడు మండల కేంద్రంలో గ్రామ శాఖలో మహాసభలు నిర్వహించి రాప్తాడు మండల మహాసభ నిర్వహించి ఈ మహాసభల్లో కార్యకలాపాలు చర్చించి స్థానిక సమస్యలపై నిరంతరం పోరాటం చేసేందుకు సిద్ధమవుతాం అని పి రామకృష్ణ అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాప్తాడు మండల కార్యదర్శి ఆర్.ర వీంద్ర సహాయ కార్యదర్శి ఎం చలపతి, శాఖ కార్యదర్శులు మహమ్మద్ రఫీ ,సంజీవులు, పెద్దిరాజు, పెద్దన్న, ఆదినారాయణ, నారాయణస్వామి, నాయకులు చౌడప్ప, టోపీ సాబ్, ఎల్ నారాయణస్వామి, మల్లన్న, డి కాసిం సాబ్, సోమనాథ్ ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి.రామకృష్ణ

# అనంత జిల్లా సిపిఐ మహాసభలను విజయవంతం చేయాలి

## - పేదల పక్షాన ఉద్యమించే పార్టీ సిపిఐ - సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

అనంతపురం, మే 19 ప్రభావార్త బ్యూరో

అనంత జిల్లాలో జులై 25, 26, 27 తేదీల్లో సిపిఐ మహాసభలను విజయవంతం చేయాలని, పేదల పక్షాన ఉద్యమించే పార్టీ సిపిఐ అని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పేర్కొన్నారు. సోమవారం సిపిఐ పార్టీ ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1925 డిసెంబర్ 26న కమ్యూనిస్టు పార్టీ స్థాపించిందన్నారు. అనేకమంది త్యాగాలతో పునీతమైనటువంటి ఎర్రజెండా పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ 1936 అనంత జిల్లాలో ఐదు కల్లు సదాశివన్, నీలం రాజశేఖర్ రెడ్డి, వి.కె.ఆదినారాయణ రెడ్డి స్వాతంత్ర సమరయోధులు కమ్యూనిస్టుపార్టీని స్థాపించడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు వేల ఎకరాల బంజరు, మిగులు భూములు, భూస్వాముల కబ్జాలో ఉన్నటువంటి భూములను పంచిపెట్టడం జరిగిందన్నారు. ఆదివారం జరిగిన చెన్నప్ప యాదవ్ అధ్యక్షతన సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశంలో జిల్లా సమస్యల పట్ల కార్యాచరణ రూపొందించుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగా కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసినటువంటి సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటం జరుగుతోందన్నారు. జూలైలో నిర్వహిస్తున్నటువంటి మహాసభల్లో హంద్రీనీవా నీటి జలాల సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇంటి స్థలాలపై ఇచ్చిన హామీలలో గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, పట్టణ నగరాలలో రెండు సెంట్లు, ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షలు ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు ఇవ్వాలని సిపిఐ డిమాండ్ చేస్తుంది అన్నారు. ఈ విషయంపై సిపిఐ పార్టీ పేద ప్రజల నుంచి ఇంటి పట్టాలకు దరఖాస్తులను స్వీకరించి కలెక్టర్, ఎమ్మార్వో కార్యాలయానికి అందజేయడం జరిగిందన్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు టిడ్కో ఇల్లు 90 శాతం పూర్తి చేయడం జరిగిందని పది శాతం ఖర్చుపెట్టి వాటిని పూర్తి చేసే బాధ్యత రాష్ట్ర ప్రభు త్వం చేపట్టాలన్నారు. ఈ అంశంపై జూన్ రెండో తేదీన ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంత జిల్లాలో ఆర్డిటి సేవలు అద్భుతమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్.డి.టి నుంచి వస్తున్న విదేశీ నిధులను పునరుద్ధించే దిశగా రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. జూలై 25, 26, 27 నిర్వహిస్తున్నటువంటి సిపిఐ మహాసభలలో అనంత జిల్లాలోని ఉన్న సమస్యలపై చర్చించి కార్యా చర ణ రూపొందిస్తామన్నారు. ఈ మహాసభలను అనంత జిల్లాలో ఉన్నటువంటి మేధా వు లు, అభ్యుదయ భావాలు కలిగి న వ్యక్తులు సహకరించి జయ ప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికా ర్జున, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె.రాజారెడ్డి, బి.కేశవరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేష్ గౌడ్, గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు వై.ఎల్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

# ఏఐవైఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా జి. సంతోష్ కుమార్

అనంతపురం న్యూటౌన్, మే 19 ప్రభాతవార్త

ఏఐవైఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నూతనంగా ఎన్నికైనట్లు జి.సంతోష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 17వ జాతీయ మహాసభలు తిరుపతిలో సుఖ్జిందర్ మహేసరి ప్రధాన కార్యదర్శిగా, రౌషన్ కుమార్ సిన్హా అధ్యక్షుడిగా, 45 మంది కార్యవర్గ సభ్యులు, 107 మంది కౌన్సిల్ సభ్యులు నూతన నాయకత్వాన్ని ఎంచుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిర్వాహణ కార్యదర్శ ఏఐవైఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నూతనంగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు. ఈ నెల 15 నుంచి 18 వరకు జరిగిన సభలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఆరుగురు నేతలను జాతీయ కౌన్సిల్లోకి ఎంపిక చేయడం జరిగిందన్నారు. యువజన, విద్యార్థి, మహిళా, కార్మిక, కర్షక సమస్యలపై చర్చలు జరిగాయని, పాలకులు అవలంబిస్తున్న విధానాలపై నిర్దిష్టమైన చర్చలు జరిపి, తీర్మా నాల రూపంలో భవిష్యత్ పోరాటాలను ఈ మహాసభ కార్యాచరణ ద్వారా రూపొందించిందన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కు లను హరిస్తున్న పాలకులపై సంఘటిత ఉద్య మాలు చేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించి, అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలన్నారు. ఎన్డీఏ కూటమి నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేస్తూ వెంటనే నిరుద్యోగ భృతి 3 వేలు ఎటు వంటి ఆంక్షలు లేకుండా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.


జి.సంతోష్ కుమార్

# కేఎస్ఎన్ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశం కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులకు ఆహ్వానం

అనంతపురం, మే 19 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలోని భైరవనగర్ ఆర్టీవో కార్యాలయం వెనుక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రక్కన ఉన్న కె.ఎస్.ఎన్.స్వతంత్ర ప్రతిపత్తి పొందిన మహిళా డిగ్రీ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసి డిగ్రీ మొదటి సంవత్సరం చేరబోవు విద్యార్థినీల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కె.ఎస్.ఎన్ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సత్యలత ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినీలకు ఇదొక సువర్ణ అవకాశంగా చెప్పవచ్చు. నాలుగు ఎకరాల్లో ఆహ్లాదకరమైన వాతా వరణంలో పక్కాభవనాలతో విశాలమైన ప్రదేశముతో కూడిన తరగతి గదులు ఉన్నాయి. కళాశాల ఆవరణలోనూ సీసీ కెమెరాలు పర్యవేక్షణ ఉందని తెలిపారు. 2022వ సంవత్సరంలో ఏప్రిల్లో "ఎ" గ్రేడ్ దక్కించుకున్న తొలి మహిళ అటానమస్ కాలేజీగా గుర్తింపు పొందింది. అదేవిధంగా ఈ కళాశాలలో ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్తో పాటు విద్యార్థులకు హాస్టల్ వసతి కలదు. కార్పొరేట్ కాలేజీలకు భిన్నంగా చదువుతోపాటు యోగా, కాంపిటీటివ్ పరీక్షలకు ఉచిత కోచింగ్ ఇవ్వబడునిని తెలిపారు. అంతేకాకుండా ప్రయోగశాలలు డిజిటల్ లైబ్రరీ, స్పోర్ట్స్ కళాశాలలో ఉన్నాయన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానంలో భాగంగా మేజర్, మైనర్ కోర్సును ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. బి.ఏలో హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్ గ్రూపులు, బి.కాంలో జనరల్, బి.బి.ఏ. కంప్యూటర్ అప్లికేషన్ గ్రూపులు కలవు. బి.ఎస్సీలో మ్యాథ్స్, ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్టాటిస్టిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ, మైక్రో బయాలజీ, ఎలక్ట్రానిక్స్, జర్నలిజం, పారామెడికల్ టెక్నాలజీ, గ్రూపులు కలవు. కే.ఎస్. ఎన్. మహిళ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం యూజీ కోర్సులో చేరబోవు ఆసక్తి గల విద్యార్థులు డైరెక్ట్గా కళాశాలకు వచ్చి హెల్ప్ డెస్క్లో విద్యార్థులు మీ పేరు నమోదు చేసుకోవచ్చు. కళాశాలలో మా అధ్యాపకులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అందు బాటులో ఉంటారని కె.ఎస్.ఎన్ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సత్యలత ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9440418274, 9441552643 9398030817 అను ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలియజేశారు.


బ్యానర్ను ప్రదర్శిస్తున్న కళాశాల యాజమాన్యం, విద్యార్థులు

# ఆర్ట్స్ కళాశాలలో భూసార పరీక్షల శిక్షణ

అనంతపురం న్యూటౌన్, మే 19 ప్రభాతవార్త

అనంతపురంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఏరిస్ ఆగ్రో కెమికల్స్ కంపెనీ, కళాశాల రసాయన శాస్త్ర విభాగం మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం మేరకు ఏరీస్ ఆగ్రో కెమికల్స్ అసిస్టెంట్ జోనల్ మేనేజర్ శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో కంపెనీ ఎక్సటెన్షన్, డెవలప్మెంట్ ఆఫీసర్ పి.రామచంద్ర ఆర్ట్స్ కళాశాల రసాయన శాస్త్ర విద్యార్థు లకు భూసార పరీక్షలు చేయు విధానంపై శిక్షణ ఇచ్చారు. జిల్లాలోని వేరువేరు వ్యవసాయ క్షేత్రాల నుంచి సేకరించిన మట్టి నమూనాలను, భూసార పరీక్షల కిట్లను కంపెనీ వారు కళాశాలకు తీసుకు వచ్చి కళాశాలలోని రసాయన శాస్త్ర విద్యార్థులతో భూసార పరీక్షలు చేయడంలో తర్ఫీదును ఇచ్చారు. ఈ శిక్షణలో మట్టి నమూనాలను కంపెనీ ప్రతినిధుల పర్యవేక్షణలో విద్యార్థులు భూసార పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మశ్రీ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఇటువంటి ప్రయోగాత్మక శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని కంపెనీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. శిక్షణ కార్యక్రమాన్ని రసాయన శాస్త్ర లెక్చరర్లు టి.జితేంద్ర, బి.నర్సింహారెడ్డి పర్యవేక్షించారు.


భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# బీసీ స్టడీసర్కిల్ డైరెక్టర్ డిప్యూటేషన్ రద్దు

అనంతపురం న్యూటౌన్, మే 19 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా బీసీ స్టడీసర్కిల్ డైరెక్టర్గా పనిచేస్తున్న సుమన జయంతి డిప్యూటేషన్ను రద్దు చేస్తూ బీసీ సంక్షేమశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. ఆ అధికారిణి 23-1-2025న బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్గా బాధ్యతలు స్వీకరించారు. అప్పటికే ఆ అధికారిణి విజయవాడలోని స్కిల్ డెవలప్మెంట్ మేనేజర్ ఈడబ్ల్యూఎస్ మేనేజర్ కొనసాగుతున్నారు. అయితే రెండు పోస్టుల్లో కొనసాగేందుకు ఇబ్బందులు రావడంతో పాటు పలు వ్యక్తిగత కారణాలతో బీసీ స్టడీసర్కిల్ డైరెక్టర్ డిప్యూటేషన్ను రద్దు చేయాలని తానే స్వయంగా డైరెక్టర్కు లెటర్ పెట్టుకున్నారు. దీంతో ఆ డిప్యూటేషన్ను రద్దు చేస్తూ దాదాపు ఇరవై రోజుల క్రితం డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. ఆ ఉత్తర్వులు ఆధారంగా రిలీవింగ్ కోసం జిల్లా కలెక్టర్కు ఫైల్ పంపించడం జరిగింది. జిల్లా కలెక్టర్ బీసీ స్కడీసర్కిల్ డైరెక్టర్గా మరొక అధికారికి ఇన్ఛార్జ్ బాధ్యతలు అప్పగించి ఆ అధికారిణిని రిలీవ్ చేయనున్నారు. ఆ అధికారిణి రిలీవ్ అయిన తర్వాత స్కిల్ డెవలప్మెంట్ మేనేజర్ ఈడబ్ల్యూఎస్ కొనసాగుతూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ కార్యాలయంకు అటాచ్ చేయనున్నట్లు సమాచారం. అయితే ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు అతి త్వరలో రానున్నట్లు తెలిసింది. అయితే బీసీ స్టర్కిల్ డైరెక్టర్గా ఎవరికి ఇన్చార్జ్ బాధ్యతలు అప్పగిస్తారన్నది తెలియాల్సి వుంది.

# మే 22న హనుమత్ జయంతి ఉత్సవాలు

అనంతపురం కల్చరల్, మే 19 ప్రభాతవార్త

శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయము, ఓం శ్రీ స్వామి సమర్థ అక్కల్కోట్ మహారాజ్ సేవా సమితి భక్తులకు విజ్ఞప్తి అనంతపురం హెచ్ఎల్సి కెనాల్ దగ్గర శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో ఈ నెల 22న తేదీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర వైశాఖ బహుళ దశమి గురువారం ఉదయము 7.45 గంటలకి హనుమత్ జయంతిని పురస్కరించుకుని శ్రీ భక్త ఆంజనేయ స్వామికి మన్యుసూక్తంతో అభిషేకం, తేనెతో వడల హారము అలంకరణ నిర్వాహించబడునని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 10:30 గంటలకి హనుమాన్ చాలీసా సామూహిక పారాయణము ఉంటుందని కావు న భక్తులు విచ్చేసి పూజాకార్యక్రమములో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకుపాత్రులు కావాలన్నారు. పూజ రుసుము రూ.200 ఓం శ్రీ స్వామి సమర్థ అక్కల్కోట్ మహారాజ్ సేవా సమితి హెచ్ఎల్సి కాలనీ అనంతపురం వివరాలకు 9396411169 7981893089లో సంప్రదించాలనికోరారు.

# అన్ని పదోన్నతుల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

అనంతపురం న్యూటౌన్, మే 19 ప్రభాతవార్త

అన్ని ప్రభుత్వ శాఖల్లోని ఎస్సీ ఉద్యోగులకు పదోన్నతుల్లో కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని సోమవారం జిల్లా రెవిన్యూ భవన్లో జరిగిన గ్రీవెన్స్లో అనంతపురం జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్కి వినతి పత్రం సమర్పించారు. ఏపీ విద్యాశాఖలో టీచర్ల పదోన్నతుల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్నారని తెలుపుతూ, ఇతర శాఖల్లో కూడా ఎస్సీ వర్గీకరణ ప్రకారం పదోన్నతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎ.హనుమంతరావు, జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్ పాల్గొన్నారు.

# దేశ భద్రత విషయంలో మన సైనికుల పాత్ర అమోఘం

## - పామిడిలో తిరంగా యాత్ర

పామిడి, మే 19 ప్రభాతవార్త

దేశ భద్రత విషయంలో మన సైనికుల పాత్ర అమోఘం అని తహశీల్దార్ శ్రీధరమూర్తి, ఎంపిడిఓ తేజోష్ణ, మాజీ ఎమ్మెల్యే కొట్రికె మధుసూ దన్గుప్తా కొనియాడారు. ఆపరేషన్ సిం దూర్ విజయోత్స వం సందర్భ ంగా త్రివిద ధళాల సైనికులకు సంఘీభావంగా సోమవారం పట్టణంలో పెద్దఎత్తున తిరంగా యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపరే షన్ సిందూర్ ద్వార మన ఇండియన్ ఆర్మీ శక్తి ఏమిటో ప్రపంచానికి చాటిచెప్పటం జరిగిందన్నారు. దేశ భద్రత విషయంలో రాజీ పడబోమనే ఉద్దేశ్యాన్ని ఇతర దేశాలకు ఒక హెచ్చరికగా మన సైనికులు చూపించిన పోరాటపటిమే అందుకు నిదర్శనం అన్నారు. ప్రపంచం గర్వపడే విధంగా మనకు రక్షణ కవచంలా త్రివిద దళాలు ఒక భారతదేశంలోనే ఉండటం మనందరికి గర్వకారణం అని తెలియజేశారు. మన సైనికుల శక్తి సామర్థ్యాలకు మనం దరం బాసటగా నిలుద్దామని పిలుపునిచ్చారు. దేశానికి రక్షణ కవచంలా నిల పడి ప్రాణాలను అర్పించిన ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన మురళీ నాయక్ ధైర్యసాహసాలు దేశానికే స్ఫూర్తిదాయకమని వెల్లడించారు. అనంతరం అధికారులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు జాతీయ జెండా లను పట్టుకుని అమర వీరులకు జోహార్లు.. వందేమాతరం.. భారత్ మాతాకి జై.. అంటూ నినాదాలు చేస్తూ జాతీయ గీతాలాపన గావించి జెండా వంద నం చేయగా దేశభక్తి ఉట్టిపడినట్లైంది.


తిరంగా యాత్రలో తహశీల్దార్, ఎంపిడిఓ, మాజీ ఎమ్మెల్యే.

# పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో సేవా కార్యక్రమం

బుక్కరాయసముద్రం, మే 19 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పీడిత జనంత పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతిని సోమవారం ఘనంఘా నిర్వ హించారు. మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి సిద్ధరాంపురం వరకు రోడ్డులోని గుంతలను పూడ్చి శ్రమ దానం,మజ్జిగ పంపణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప పాల్గొన్నారు.ఈ సం దర్బంగ వారు మాట్లడుతూ పుచ్చలపల్లి సుందరయ్యభూస్వామి కుటుం బం లో పుట్టినప్పటికి కష్టజీవుల రాజ్యం రావాలని దున్నేవారికి భూమి కోసం కూడు,గుడ్డ,నీడ ప్రజలందరికి చెందాలని అనేక ఉద్యామాలు నడిపారు. దోపి డి వ్యవస్థ పోయి కష్టజీవుల రాజ్యం కోసం కమ్యూనిస్టు పార్టీలో చేరి తెలం గాణ సాయుధ రైతాంగ పోరాటం ద్వారా 10 లక్షల ఎకరాల భూమిని పేదల కు పంచడం జరిగిందన్నారు.పాలకులవిదానాల పట్ల జరుగుతున్న దోపిడి వివక్షత అంటరానితనం పై పోరాటాలుచేశారు.1964లో సిపిఎంగా ఏర్పడి జాతీయ ప్రథమ ప్రధాన కార్యదర్శిగా పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడిగా పనిచేశారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల కార్యదర్శి కుళ్ళాయప్ప, శివారెడ్డి, శ్రీనివాసులు,నాగేంద్ర,పుల్లయ్య,నెట్టికంటయ్య, ఎర్రకొం డప్ప,వెంక టకొండ,సుబ్రమాణ్యం,నాగరాజు,చెన్నప్ప,నాగలింగమయ్య,మహమ్మద్రఫీ,నడిపక్క,వెంకట్,లక్ష్మి తదితిరులుపాల్గొన్నారు.


శ్రమదానంచేస్తున్న సిపిఎం పార్టీ కార్యకర్తలు,పంచాయితీ వర్కర్లు

# నీలంకు ఘనంగా నివాళి..

## ఐదు కీలక పదవులు చేపట్టిన నీలం

గార్లదిన్నె మే 19 ప్రభాతవార్త

: అనంత ఖ్యాతిని ప్రపంచ దేశాలలో ఇనుమడింప చేసిన వ్యక్తి మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి 112వ జయంతి సంద ర్భ ంగా గార్లదిన్నె మండలంలోని కల్లూరు సర్కిల్లో ఉన్న ఆయన విగ్రహానికి నీలం అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు.. ఈ సందర్బంగా ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా, లోక్ సభ స్పీకర్గా, ఎఐసిసి అధ్యక్షుడుగా, రాష్ట్ర పతిగా ఉన్నతమైన పదవులు అలం కరించిన వ్యక్తి నీలం సంజీవరెడ్డి. 1913 మే 19న అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం ఇల్లూరు గ్రామంలో మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన నీలం సంజీవరెడ్డి అంచెలంచెలుగా ఎదిగి వెనుకబడిన రాయలసీమ కోసం ఎంతో కృషి చేసిన వ్యక్తి నీలం.. ఎదిగే కొద్దీ ఒదిగి ఉండాలన్నది ఆయన నైజమని, ఎన్నో ఉన్నతమైన పదవులు అనుభ వించిన ఆయన చివరి క్షణాలు అనంతపురంలోనే గడిపారని, ఆయనకు అనంతపురం జిల్లా పట్ల మక్కువ అలాంటిందని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బుక్కచర్ల నల్లపరెడ్డి ,ఎవి నరసి ంహులు,రామ చంద్రారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చంద్రనాథ్, కల్లుమడి ఓబి రెడ్డి,ఆ దినారాయణ రెడ్డి,పెద్దన్న, పుల్లారెడ్డి,పి.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు..


నీలం సంజీవరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం..

# సబ్సిడీపై విత్తన వేరుశనక్కాయలు పంపిణీ చేయండి

## - సిపిఐ మండల కార్యదర్శి ఎం.మధు యాదవ్

శింగనమల, మే 19 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ముందస్తు వర్షాలతో రైతులు భూములను దుక్కిలు చేసుకుని విత్తనానికి సిద్ధం అవుతున్నారు. అయితే ప్రభుత్వం రైతులకు సబ్సిడితో అందించే వేరుశనక్కాయలు ఇంత వరకు వ్యవసాయ శాఖ గోడౌన్లలో సిద్ధం చేయలేదని సిపిఐ మండల కార్యదర్శి ఎం.మధు యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలోభాగంగా సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్, మండల సహాయ కార్యదర్శి చేనేత మధు ఆధ్వర యంలో తహశీల్దారు బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. సకాలంలో వర్షాలు కురుస్తున్నందున మండల పరిధిలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో అన్ని రకాల విత్తనాలు 90 శాతం సబ్సిడితో రైతులకు అందించాలన్నారు. ఎకరాకు 3 బస్తాల వేరుశనక్కాయ లు అందించాలని, గతంలో వేరుశనగ పంట సాగు చేసి సకాలంలో వర్షాలు కురవక రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతుల దగ్గర డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా వారిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. విత్తన శుద్ధి మందులను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నారప్ప, వెంకటరెడ్డి, రామకృష్ణ, రామాం జినేయులు, బాలరెడ్డి, ముత్యాలు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

# గార్లదిన్నె మండలంలో మినీ మహానాడు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ


హాజరైన టిడిపి నియోజకవర్గ నేతలు

శింగనమల, మే 19 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె మండల కేంద్రంలో ఈ నెల 21వ తేది నియోజకవర్గ మిని మహానాడు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. సోమవారం ఆమె జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి వసతి గృహంలో నియోజకవర్గ టిడిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎడిసిసి బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసనాయుడు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిని మహానాడుకు పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల టిడిపి కన్వీనర్లు, అనుబంధ కమిటీల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# రక్త పూతల సేకరణ కార్యక్రమం

బుక్కరాయసముద్రం మే 19 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం నాల్గవ సచివాలయం పరిదిలో ఉన్న గౌరయ్య కాలనీ,బొమ్మలాటపల్లి గ్రామాల్లో సోమవారం ఫైలేరియా పై రక్తపూతల సేకర ణ కార్యక్రమం నిర్వహించినట్లు సిహెచ్ఓ మోహన్రావు ఒక ప్రకటనలో తెలిపారు.రక్తపూతల సేకరణ కార్యక్రమం సాయింత్రం 6గంటలనుండి రాత్రి 9 గంటలవరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఆ గ్రామాల్లో ఉన్న ప్రజలకు రక్తపూతలను సేకరించి జిల్లా ఫైలేరియా కార్యాలయానికి పంపడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు బొమ్మలాటపల్లి సర్పంచు సుధాకర్రెడ్డి,మోహన్బాబు,సబ్ యూనిట్ ఆఫీసర్ మద్దయ్య,సూపర్వైజర్ నూర్బాష,శ్రీరామ్మూర్తి తదితిరులు పాల్గొన్నారు.


రక్త నమూనాలను సేకరిస్తున్న వైద్యసిబ్బంది

# ముంటిమడుగు కేశవరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పిటిసి షాలిని

శింగనమల, మే 19 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా ఎడిసిసి బ్యాంకు చైర్మన్గా ఎన్నికైన ముంటిమడుగు కేశవరెడ్డిని మాజీ జడ్పిటిసి షాలిని, మాజీ మండల కన్వీనర్ చితంబర దొర సోమవారం కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట టిడిపి నాయకులు తరిమెల పెద్దరెడ్డి, నిదనవాడ సుధీర్రెడ్డి, విశ్వనాథ్రెడ్డి, సోదనపల్లి ఆది తదితరులు పాల్గొన్నారు.


ముంటి మడుగు కేశవరెడ్డికి శుభాకాంక్షలు తెలు పుతున్న షాలిని చితంబర దొర

# మడకశిర ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాం ..!

## ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు


మాట్లాడుతున్న ఎంపీ పార్థసారథి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి


సమావేశానికి హాజరైన కార్యకర్తలు, నాయకులు,

మడకశిర టౌన్, మే 19 ప్రభాతవార్త,

నియోజకవర్గ అభివృద్ధి నాయకుల సంక్షేమం ప్రజల అభివృద్ధి మా లక్ష్యం. మడకశిర ఎమ్మెల్యే టీటీడీ పాలక మండలి సభ్యులుఎమ్మెస్ రాజు, ఎంపీ పార్థసారథి,టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పేస్వామి, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు అంజినప్పలు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని దివంగత నేత ఎన్టీ రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయ ంలో మినీ మహానాడు సమావేశానికి ఎమ్మెల్యే రాజు, ఎంపీ పార్థ సారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, సత్యసాయి జిల్లా అధ్య క్షుడు అంజనప్పలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మినీ మహానాడు సభలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,ఎంపీ పార్థసారథి,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు అంజనప్పలు మాట్లాడుతూ :కోటి సభ్యత్వాలు కలిగిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది తెలుగుదేశం పార్టీనే అది కేవలం యువ నాయకులు నారా లోకేష్ బాబు చొరవతో సాధ్యమైందన్నారు. మా నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నన్ను నమ్మి మడకశిర నియోజకవర్గానికి నన్ను పంపి నప్పుడు మీరందరూ అక్కున చేర్చు కొని గెలిపించినందుకు మీ అందరికీ సేవకుడిగా మీ నాయకుడిగా కష్టసు ఖాల్లో 24 గంటలు నేను కానీ తిప్పేస్వామి అన్న కానీ అందుబా టు లో ఉంటామన్నారు. నిజాయితీగా పనిచేసిన కార్యకర్తలను విస్మరించేది లేదు, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ముసుగులో నమ్మకద్రోహం చేసిన నమ్మకద్రోహులను సహించేది లేదు. ఈ నియోజ కవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా పట్టుకుని నైతిక హక్కు కూడా మీకు లేదన్నా రు.తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే రకంగా వ్యవహరించిన కన్న తల్లి లాంటి తెలుగుదేశం పార్టీ ద్రోహం చేసిన నాయకులను సహించేది లేద న్నారు. నాయకులను కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని కంటికి రెప్పలా కాపాడుకుంటమన్నారు .తెలుగుదేశం పార్టీ నాయకులకుఖి కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఇన్ని రోజులు పెద్దలు తిప్పేస్వామి ఉన్నారు, ఇప్పుడు తిప్పే స్వామిలతో కలిసి ప్రజలకు కార్యకర్తలకు తోడుగా నేను ఉంటా మీ అంద రికీ ఫోను చేసిన ఎస్ఎంఎస్ చేసిన స్పందించే నాయకత్వం మీ అందరి ముందు ఉందని గర్వంగా చెప్పగలుగుతమని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అభివృద్ధి కార్యక్ర మాలన్నీ అమలు చేసే దిశగా కార్యాచరణ చేసి ముందుకు సాగుతు న్నమ న్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులు యువ నాయకులు యువకుడు యువ గలం రథసారథి నారా లోకేష్ బాబు సహ కారం సమిష్టి నాయకత్వంలో ఇక్కడున్నటువంటి నాయకులతో కలిసి మడకశిర నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుపోతావున్నారు.

గతంలో ఈ నియోజకవర్గంలో నుంచి వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన నాయకులు ఉన్నారు వారు చేయలేని మడకశిరకు వక్కమార్కెట్ మేము ఏర్పాటు చేయబోతున్నమన్నారు.నియోజకవర్గ అభివృద్ధికి రెవిన్యూ సమస్య లేకుండా చేయాలని సదుద్దే శంతో మడకసిర కు ఆర్డీఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయబో తున్నమని అన్నారు. మడకశిరకు ఆర్ అనంతపురం దగ్గర త్వరలో డిఫెన్స్ పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నమని అన్నారు..నియోజకవర్గాన్ని సోలార్ హబ్‌గా మార్చే దిశగా మడకశిర మండలంలో, గుడిబండ మండలంలో, రొల్ల అగలి మండల మధ్యలో సోలా ర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయబోతున్నాం. అగలి మండలం గాయత్రి కాలనీలో పరిశ్రమలో తీసుకొని రావడం జరు గుతుంది అన్నారు .నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందు బాటులో ఉండ ండి, గ్రూపులు కట్టకండి, గ్రూపులు కట్టిన నియోజకవర్గంలో కొంత మంది నాయకులు ఏమైనా రో అనేది మీకందరికీ తెలిసిన విషయమే. గ్రూపులు కట్టి పార్టీని డ్యామేజ్ చేయాలని చూస్తే సహించేది లేదు అన్నారు.గత వైసి పి పాలనలో మాదిరిగా స్థానిక నాయకులు మాజీ ఎమ్మె ల్యే మాదిరిగా సిఎంఆర్ఎఫ్ చెక్కులకు గాని, ట్రాన్స్ఫార్మర్లకు గానీ, ఇల్లు పట్టాలో మంజూరు చేయడానికి కానీ, చిన్నచిన్న ఉద్యోగాలకు మామూలను తీసుకొనే రకం కాదు,మేము తీసుకోము, తీసుకోబోమని పేర్కొన్నారు .

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు ఒక్క రూపాయి లంచం లేకుండా ట్రాన్స్ఫార్మర్లు అందజేశం, త్వరలో మరో 500 ట్రాన్స్ఫార్మర్లు రాబోతున్నాయి, మడకశిర నియోజకవర్గంలో ఉన్న వ్యవ సాయ రైతులకు ట్రాన్స్ఫార్మర్ల కొరత రాదు రాకుండే విధంగా చూస్తా వున్నారు. మడకశిర నియోజకవర్గానికి త్వరలో 20 సబ్ స్టేషన్లు రాబోతు న్నాయి, పవర్ గ్రిడ్ ఏర్పాటు కాబోతుంది, అందులో భాగంగా దాదాపు నిరు ద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కూడా రాబోతున్నాయి అన్నారు..

ప్రతిపక్ష పార్టీ కాదు ప్రతిపక్ష హోదా రాలేదు కాబట్టి ప్రత్యర్థి పార్టీ, వాళ్లకు శాసనసభ్యుల గురించి కానీ ముఖ్యమంత్రి పనితీరు గురించి మాట్లాడే అవకాశం లేదు అన్నారు. ఎందుకంటే మేము నిజాయితీగా ఉంటాం, నిజా యితీగా పని చేస్తాం, గత ఐదు సంవత్సరాలలో మండలానికి ఒక బోరు వెయ్యలేదు, నీటి సమస్య వచ్చిన ఏ సమస్య వచ్చినా వారికి కావాల్సింది డబ్బు ప్రజలు పీల్చే గాలికి తప్ప ప్రతి ఒక్కదానికి డబ్బులు వసూలు చేసే నీచ సంస్కృతి మడకశిర నియోజకవర్గంలో గతవైసిపి పాలకులది.మేము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఎక్కడ నీటి సమస్య ఉంటే అక్కడ బోర్లను వేయిస్తూ ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా 150 బోర్లు వేయించడం జరిగింది అన్నారు.,ప్రజలు తమ సొంత ఇంటికలను నెరవేర్చే విధంగా నియోజక వర్గానికి 20 వేల ఇల్లు త్వరలో రాబోతున్నాయి అన్నా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, ఐదు మండలాల కన్వీనర్లు, కార్యదర్శులు, మార్కెట్ యార్డ్ చైర్మన్, మెంబర్లు, జడ్పిటిసి సభ్యులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు,మున్సిపల్ కౌన్సిలర్లు, క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు మాజీ ప్రజా ప్రతినిధులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా వాహనాల స్వాధీనం


పోలీసులు స్వాధీనం చేసుకున్న ఇసుక లారీలు

యాడికి(తాడిపత్రి), మే 18, ప్రభాతవార్త: పెద్ద ఎత్తున అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలను యాడికి పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. తాడిపత్రిలోని పెన్నానది నుంచి గుంతకల్లు మీదు గా చిప్పగిరికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు టిప్పర్లను ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆదేశాల మేరకు ఎస్సై వెంకటరమణయ్య రాయల చెరువులోని తనిఖీ కేంద్రం వద్ద సోమవారం తెల్లవారుజామున స్వాధీనం చే సుకున్నారు. 60 టన్నులకు పైగా ఇసుకను తరలిస్తున్న ఈ మూడు వాహనాలను స్వాధీనం చేసుకొని కోర్టుకు నివేదించినట్లు, కోర్టు ఆదేశాల మేరకు జరిమానా చెల్లించిన తర్వాత సదరు వాహనాలను విడుదల చేస్తా మని ఎస్సై తెలిపారు.

ఏఎస్పీ ఆదేశాల మేరకు అక్రమ ఇసుక రవా ణాపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు ఆయన పేర్కొ న్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లాలో 20 చెరువులు 100 శాతం నిండాయి - మరో 20 చెరువులు 75 శాతం నిండాయి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్


జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మే 19 ప్రభాతవార్త

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా వుండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. భారీ వర్షాల వల్ల జిల్లాలో 20 చెరువులు 100 శాతం నిండగా మరో 20 చెరువులు 75 శాతం నిండా యన్నారు. కావునా పరిసర ప్రాంత ప్రజలు, ఆయకట్టు పరివాహక గ్రామాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా వుండాలని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రాకూడదని సూచించారు. అత్యవసర పరిస్థితులలో సహాయం కొరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు 8500292992 కాల్ చేసి వివరాలు తెలపాలన్నారు. బెలుగుప్ప మండలం బీజకుండరి ఎంఐ ట్యాంక్ (సీర్పి) గార్లదిన్నె మండలంలోని పెనకచర్ల, ఎర్రగుంట్ల, కోటంక. గుత్తి మండలంలోని గుత్తి ఎంఐ ట్యాంక్ (ఆర్ఏటి), మా మదురు ట్యాంక్, ములవాని చెరువు, బ్రాహ్మణపల్లి ఊర చెరువు. గుంత కల్లు మండలంలోని నాగసముద్రం ఎంఐ ట్యాంక్, రాగులపాడు చెరు వు, ఊర చెరువు. పామిడి మండలంలోని అనుంపల్లి ఎంఐ బిగ్ ట్యాంక్, బూద వాని చెరువు, పాళ్యం ఎంఐ ట్యాంక్, సూరకాయలపేట చెరువు. పెద్దవడు గూరు మండలంలోని చిత్రచేడు ఎంఐ ట్యాంక్. రాప్తాడు మండలం లోని గొందిరెడ్డిపల్లి ట్యాంక్. వజ్రకరూరు మండలంలోని పల్లెచెరువు, జిల్లేదార్ చెరువు, చెట్టికుంట చెరువులు పూర్తిగా 100 శాతం నిండాయన్నారు. అనంతపురం రూరల్ పరిధిలోని కామారు పల్లి ట్యాంక్, కురుగుంట ట్యాంక్, కొడిమి, పాముర యి ట్యాంక్. ఆత్మ కూరు మండలంలోని మదిగుబ్బ ట్యాంక్, తోపదుర్తి బిగ్ ట్యాంక్. బుక్కరాయ సముద్రం మండ లంలోని అనంతసాగర్ అనంతపురం ట్యాంక్, చెన్నం పల్లి చిన్నకృష్ణమ్మ ట్యాంక్, కెకె.అగ్రహారం ట్యాంక్. గుంత కల్లు మండలంలోని పికె.చెరు వు, వైటి.చెరువు ఎంఐ ట్యాంక్. పామిడి మండల ంలోని రామగిరి ట్యాంక్. రాప్తాడు మండల ంలో ని బుక్కచెర్ల ట్యాంక్, ఊరుముందర చెరువు (బండమీ దపల్లి ట్యాంక్), ఉరవకొండ మండలంలోని బూదిగవి ట్యాంక్. విడపనకల్లు మండలంలోని డొనేకల్ ట్యాంక్, హావళిగి ఆనికట్ స్కీం. వజ్రకరూరు మండలంలోని భూమి రెడ్డికుంట, దాసప్పకుంట, జె.రా మాపురం ఎంఐ ట్యాంక్ 75 శాతం నిండాయన్నారు. ఆయా పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ సూచించారు.

# పిజిఆర్ఎస్ పిటీషన్లకు సకాలంలో పరిష్కారం చూపాలి

## - జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులకు జిల్లా ఎస్పి ఆదేశాలు - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 72 పిటీషన్లు - జిల్లా ఎస్పి పి.జగదీష్


పిటీషనర్‌తో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి జగదీష్

అనంతపురం కలెక్టరేట్, మే 19 ప్రభాతవార్త

పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సల్ సిస్టంకు వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరి ష్కరించాలని, పెండింగ్‌లో వుంచరాదని జిల్లా ఎస్పి పి.జగదీష్ జిల్లా లోని పోలీసు అధికారులను ఆదేశించారు. బాధితులకు చట్ట పరిధిలో న్యా యం చేయాలని సూచించారు. అనంతపురం జిల్లా పోలీసు కార్యాల యంలో జిల్లా ఎస్పి ఆధ్వర్యంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 72 పిటీషన్లు స్వీకరించారు. జిల్లా నలమూలల నుండి వచ్చిన ప్రతి పిటీషనర్‌తో జిల్లా ఎస్పి మాట్లాడారు. జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికా రులతో మాట్లాడి పిటీషన్లకు పరిష్కా రం చూపాలని జిల్లా ఎస్పి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా డిఎస్‌పి ఎస్. మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీవారి ఉత్సవమూర్తులకు చక్రస్నానం

## - వైభవంగా లక్ష్మినసింహుని శయనోత్సవం - స్వామివారి దర్శనానికి ఎగబడ్డ భక్తజనం


చక్రస్నానానికి ఉత్సవ మూర్తులను తీసుకెళుతున్న దృశ్యం


ఉత్సవమూర్తుల చక్రస్నానం నిర్వహిస్తున్న దృశ్యం


వసంతోత్సవ కార్యక్రమంలో రంగులు చల్లుకొంటున్న దృశ్యం


శ్రీవారి శయనోత్సవం దృశ్యం

ఉరవకొండ, మే 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెన్నహోబిళంలో జరుగుతున్న లక్ష్మినరసింహస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం బహుళ సప్త మి సోమవారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామివార్ల ఉత్సవ విగ్రహాలకు చక్రస్నానం, వసంతోత్సవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఉదయం సుప్రభాతం, మహాభిషేకం, అలంకరణ, బలిహరణ, మంగళహారతి కార్యక్రమాల అనంతరం ప్రధానాలయం నుండి ఉత్స వమూ ర్తులను మేళతా ళాలతో కొండ క్రింద వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మ వారి ఆల యం ముందుగల లక్ష్మమ్మ మంటపం వద్దకు చేర్చి మంటపానికి ప్రక్కనే గల కోనేరు నుండి జలాన్ని తీసుకొచ్చి చక్ర స్నానం నిర్వహించారు. అనంతరం అర్చకులు వసంతోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించగా స్వామివారి పల్లకీ మోసేవారితోపాటు భక్తులు రంగునీళ్ల చల్లుకున్నారు. రాత్రి ధ్వజా అవరో హణ కార్యక్రమం అనంతరం శ్రీవారి శయనోత్సవం వైభవంగా జరిగింది. ప్రత్యేకంగా అలంకరించిన ఉత్సవ మూర్తులను ఊయల్లో కొలువుదీర్చి శయనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కాగా క్షేత్రంలో దాసంగాల సం దడి కొనసాగగా స్వామివారిని దర్శిం చు కోవడానికి వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు బారులు తీరి కనిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల పీఠమనచిన భరతమాత బిడ్డలకు జే జే లు.

## రాయదుర్గం తిరంగా యాత్రలో ప్రభుత్వ విప్ కాలవ


తిరంగా యాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

రాయదుర్గం, మే 19, ప్రభాతవార్త

ఉగ్రముకల స్థావరాలను సమూలంగా తుడిచిపెట్టిన వీర జవానులకు రాయదుర్గం ప్రజలు జే జే లుకొట్టారు. స్థానిక శాసనసభ్యులు కాలవ శ్రీనివా సులు ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణంలో సోమవారం భారత త్రివిధ దళాలకు మద్దతుగా తిరంగా యాత్ర నిర్వహించారు. పట్టణ పౌరులు, పార్టీల నాయకులు ముఖ్యంగా మహిళలు పెద్దయెత్తున పాల్గొని భారతముద్దు బిడ్డల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పట్టణంలో వెయ్యి అడుగుల మువ్వన్నెల జెండా పతాకాన్ని ప్రదర్శించారు. పట్టణంలో నిర్వహించిన ర్యా లీలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేశ ప్రజలు స్వేచ్ఛ గాలులు పీల్చు కుంటూ ప్రశాంతంగా జీవించటానికి సరిహద్దుల్లో కాపలా కాస్తున్న వీర సైనికులే కారణమన్నారు. పహల్గావ్ దుర్ఘటనలో అమాయకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రముఖలపై భారత సైన్యం వీరోచిత పోరాటం చేసిందన్నా రు. ఉగ్రవాదుల స్థావరాలను మట్టి కరిపించి దేశ ఘనతను ప్రపంచానికి చాటిందన్నారు. ప్రధానమంత్రి నరేం ద్ర మోది ఆధ్వర్యంలో దేశ రక్షణ విష యంలో ప్రపంచ దేశాలు నివ్వెర పోవ డం చూస్తున్నామన్నారు. పాకిస్థాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాద శిబిరాలతో పాటు వారి రక్షణ వ్యవస్థను తీవ్రంగా ధ్వంసం చేశామ న్నారు. దేశ రక్షణలో తమ ప్రాణాలు పన్నంగా పెడుతున్న ప్రతి సైనికుడికి ఈ దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందన్నారు.

# బీటీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత


రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

కనగానపల్లి మే 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని బాలేపాల్యం, నెమలివరం గ్రామాల మధ్య ఎన్ ఆర్ జి ఎస్ నిధుల కింద మూడు కిలోమీటర్లు మేర రెండు కోట్ల రూ వ్యయంతో నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డు ను సోమవారం రాప్తాడు ఎమ్మెల్యే పరి టాల సునీత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఈ గ్రామాల ప్రజలు రోడ్డు సరిగా లేదని అనేకసార్లు తమ దృష్టికి తీసుకు వచ్చారని గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రోడ్డును నిర్మించి మాట నిలబెట్టుకున్నామని అన్నారు. అలాగే గత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వచ్చే జూన్ నెలలో తల్లికి వం దనం, అన్నదాత సుఖీభవను అర్హులైన వారం దరికీ అం దజేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమ ంలో తహసిల్దార్ జీవి ప్రసా ద్, ఎంపీడీవో అని ల్ కుమా ర్, టిడిపి మండల కన్వీ నర్ యాతం పోతుల య్య, మాజీ జెడ్పిటిసి బిల్లే ఈశ్వ రయ్య, మండల పి ఆర్ జె ఈ పుండరీకాక్ష రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

## - కుటుంబ సమేతంగా లక్ష్మినరింహునికి ప్రత్యేక పూజలు


అమిలినేని సురేంద్రబాబుకు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న ఈవో, అర్చకులు


లక్ష్మినరసింహస్వామిను కుటుంబ సమేతంగా దర్శించుకొంటున్న అమిలినేని సురేంద్రబాబు

ఉరవకొండ, మే 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మి నరసింహ స్వామిను సోమవారం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు దర్శించుకున్నారు. ఆయన కుటుంబ సమేత ంగా ఆలయానికి చేరుకోగా ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు అర్చకులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికా రు. ఎమ్మెల్యే లక్ష్మినరసింహస్వామికు ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించగా ఈవో ఆయన్ను శాలువాకప్పి పూలమాలతో ఘనం గా సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వెంట ఇటీవలే వివాహం జరిగిన నూతన వధూవరులు శ్రీచరిత, రాహుల్ ఆదిత్య, ఇతర కుటుంబ సభ్యులు ఉన్నారు.

# ప్రజాస్పందనలపై మరింత దృష్టి యోగ డే వేడుకలు

## ఘనంగా నిర్వహిస్తాం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్


వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి,(కలెక్టరేట్) మే 19, ప్రభాతవార్త

ప్రభుత్వ పథకాలు,సేవల ప్రజాస్పందనలపై మరింత దృష్టి సారిస్తామని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి స్టేట్ ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్, యోగాంధ్ర 2025 క్యాంపెయిన్, ప్రభుత్వ పథకాలు, సేవలపై ప్రజా స్పందనలు,జిల్లా సబ్ ఆర్డినేట్ కోర్టులలో టాయిలెట్స్ కాంప్లెక్స్ వంటి వివిధ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పాల్గొన్నారు. సీఎస్ విసి లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. లేపాక్షిలో ఘనంగా యోగ డే వేడుకలు నిర్వహిస్తామని తెలి పారు. అలాగే జిల్లాలో 35 వేల ఎకరాల లో పరిశ్రమల స్థాపనకు భూసే కరణ కార్యక్రమం వేగవంతం చేయుచున్నామని వివరిం చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణరెడ్డి, డిపిఓ సమత, డిఎంహెచ్వో ఫైరోజ్ బేగం, డి సి హెచ్ ఓ తిపేంద్ర నాయక్, గ్రామ వార్డు సచి వాల యాల నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, డీఈఓ కృష్ణప్ప, ఆర్టీసీ అధికారి మధు సూదన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

## - కార్యకర్తలకు కుటుంబ సభ్యుడిగా తోడుంటా - అతి తక్కువ సమయంలో ఆదరించిన ప్రజలను మర్చిపోను - మినీ మహానాడులో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం


హాజరైన కార్యకర్తలు


శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే

గుంతకల్లు, మే 19 ప్రభాతవార్త

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్య కర్తలు సిద్ధం కావాలని ఎమ్మె ల్యే గుమ్మనూరు జయరాం పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని బలిజ కళ్యాణ మండపంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ అధ్యక్షతన జరిగిన మినీ మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్నిక ఏదైనా ఛాలెంజ్‌గా తీసు కోవాలన్నారు. కార్యకర్తలకు ఒక కుటుంబ సభ్యు డిగా తోడుగా వుంటా నని భరోసా ఇచ్చారు. ఎన్నికలకు కేవలం 40 రోజులు సమయం మాత్రమే వుండగా నియోజకవర్గ ప్రజలు తనను అక్కున చేర్చుకొ ని ఆదరించి గెలిపించారని, వారిని ఎప్పటికీ మర్చిపోనన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబా బునా యుడు దూరదృష్టి వున్న వ్యక్తి అని, రాష్ట్ర అభివృద్ధి ఆయనతోనే సాధ్య మన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకా శాలతో పాటు కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడు తోందని పేర్కొన్నారు. అధికారం చేపట్టిన వెంటనే రైతులను దృష్టిలో వుంచు కుని 700 కోట్లతో హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను ప్రారంభిం చామన్నారు. తద్వారా నీటి సామర్థ్యం 2 వేల క్యూసెక్కుల నుండి 3850 క్యూసెక్కులకు పెరగబో తుందన్నారు. వెనుకబడిన గుంతకల్లు నియోజక వర్గంలోని 12 చెరువులకు నీళ్ల నింపడానికి ముఖ్యమంత్రి ఒప్పుకున్నారని తెలిపారు. అంతకముందు ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాయల్ సర్కిల్‌లోని శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహానికి పూలమాలవేసి అక్కడి నుండి ర్యాలీగా బయ లు దేరి కళ్యాణ మండపానికి చేరుకున్నారు. తెలు గుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్య క్షులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి మినీ మహానాడును ప్రారంభి ంచా రు. నియోజ కవర్గానికి సంబంధించిన ఆరు అభివృద్ధి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మినీ మహానాడులో ప్రతిపాదించి తీర్మా నించారు. అనంతరం టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్ మాట్లా డుతూ బడుగు బలహీనవర్గాల కోసం నందమూరి తారక రామారావు పార్టీని స్థాపి ంచి వారు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదుగు దలకు పాటు పడ్డారన్నారు. ఆయన అడుగు జాడల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు, మంత్రి నారా లోకేష్ నడుస్తూనప్రజల సంక్షేమంనకోసం పాటుపడు తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండల ఇన్‌చార్జ్ గుమ్మ నూరు నారాయణస్వామి, నాయకులు గుమ్మనూరు శ్రీనివా సులు, జెడ్‌పిటిసి కదిరప్ప, పార్టీ సీనియర్ నాయకులు ఆమ్లెట్ మస్తాన్ యా దవ్, తలారి మస్తానప్ప, హనుమంతు, నాయకులు గుమ్మనూరు వెంకటేష్, కౌన్సిలర్లు ఉడుదాల ప్రభాకర్, నాయకులు కృపాకర్, పాల మల్లి కార్జున, మాత్రు నాయక్, గుత్తి, పామిడి మండలాల నాయకులు పాల్గొన్నారు,

# వ్యాపారస్తులు దుకాణాల వద్ద చెత్తబుట్టల ఏర్పాటు తప్పనిసరి - కమిషనర్ బాలస్వామి


కమిషనర్ బాలస్వామి

అనంతపురం, మే 19,ప్రభాతవార్త

నగరంలోని వ్యాపారస్తులు తమ దుకాణాల వద్దే డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసుకొని వ్యర్థాలను అందులోనే వేయాలని కమిషనర్ బాలస్వామి పేర్కొ న్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ తన సాధారణ పర్యటనలో పర్యవేక్షించినపుడు చాలామంది చిరు వ్యాపారులు చెత్తా చెదా రాన్ని దుకాణాల మందు వేయడం గమనించానన్నారు. దీని వల్ల అపరి శుభ్ర త ఏర్పడడంతో పాటు ప్రజల ఆరోగ్యంపై కుడా ప్రభావం చూపుతుం దన్నా రు. ఈ చెత్తకు సంబంధించి ఇప్పటికే పలు మార్లు వ్యాపార స్తులను హెచ్చరి ంచామన్నారు. ఈ మేరకు పలువురు దుకాణ దారులకు నోటీసులు కూడా జారీ చేశామన్నారు.కావున ఇప్పటి నుంచైనా దుకాణాలు, హోటళ్లు ఇతరత్రా వ్యాపారస్తులు చెత్త బుట్టలు ఏర్పాటు చేసుకొని చెత్తను అం దులో వేయాలని సూచించారు. మంగళ వారం నుంచి సచివాలయాల వారీగా ప్రత్యేక టీంను ఏర్పాటు చేశామని ఎవరైనా చెత్తను రోడ్లపై వేస్తే అపరాధ రుసుం విధిస్తామని వ్యాపారస్తులు ఇది గమనించి నగర పరిశుభ్ర తకు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# మెడికల్ కళాశాల హాస్టల్ అకౌంటెంట్ పై చర్యలు

అనంతపురం వైద్యం మే 19 ప్రభాతవార్త

అనంతపురం మెడికల్ కళాశాల మహిళా హాస్టల్ అకౌంటెంట్ ఓబులేశ్వరి కళాశాల విద్యార్థుల మెస్ బిల్లులు తన వ్యక్తిగత ఖాతాలో వేయించుకొని నిధులు దుర్వినియోగానికి పాల్పడిన విషయం బయటకు రావడంతో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు సదరు మహిళా అకౌంటెంట్ ను విధుల నుంచి తప్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మహిళ అకౌంటెంట్ తో మెడికల్ కళాశాల విద్యార్థులు జరిపిన ఆర్థిక లావాదేవీల పై విచారణ కమిటీ నివేదిక అందిన వెంటనే ఆమెపై పోలీసు కేసు నమోదు చేసి సదరు మొత్తాన్ని రికవరీ చేస్తామని ఆయన తెలిపారు. మెడికల్ విద్యార్థినుల హాస్టల్లో జరుగుతున్న తతంగంపై దృష్టి సారించని హాస్టల్ వార్డెన్ లకు సైతం మెమోలు జారీ చేశారు. మెడికల్ కళాశాల ,హాస్టల్స్ లో జరిగే వ్యవహారాలు అక్కడి సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని సిబ్బందిని హెచ్చరించారు. తప్పు చేసిన వారు ఎవరైనా ఉపేక్షించేది లేదని అన్నారు